

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్

వార్తా పత్రిక

TELANGANA RISING GLOBAL SUMMIT

నల్లగొండ | epaper.news war.com | ఆదివారం 19, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :29 | ఎడిటర్: నటవా కృష్ణారావు | పేజీలు : 4 , వెల.2.00

# బీజేపీ మిత్రపక్షాలకు భవిష్యత్తులో ఇబ్బందులే

- చంద్రబాబునాయుడు పరిస్థితి కూడా అలాగే
- నితీశ్ కుమార్, ఏక్‌నాథ్ షిండేల పరిస్థితి చూస్తున్నాం
- లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమే
- వాటిని అమల్లోకి తీసుకువచ్చేది రాష్ట్ర ప్రభుత్వాలు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనుగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబా బు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేల పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ఈరోజు(శనివారం) ఢిల్లీలో మీడియాతో సీఎం చిట్‌చాట్



చేశారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉండటంతో.. టీడీపీకి ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు.



## హోర్ముజ్ జలసంధి మళ్లీ బంద్: అమెరికాపై ఇరాన్ ఆగ్రహం..

ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హోర్ముజ్ జల సంధిని ఇరాన్ ఇవాళ (శనివారం) మళ్లీ మూసివేసింది. లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత శుక్రవారం(నిన్న)రోజే ఈ మార్గాన్ని తెరిచిన ఇరాన్, కేవలం 24 గంటల వ్యవధిలోనే మళ్లీ పాత ఆంక్షలను కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా తన వాగ్దా నాలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని, ఇరాన్ ఓడరేవులపై నౌకాదళ దిగ్బంధనాన్ని కొనసాగిస్తోందని ఇరాన్ ఆరోపించింది.

2



## మహిళలకు హక్కులు కల్పించేందుకు కృషి చేస్తూనే ఉంటాం: రిజిజు

లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంతో.. 2014 తర్వాత మోదీ ప్రభుత్వానికి తొలి వైఫల్యం ఎదురైంది. దీనిపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. విపక్షాలు ఈ బిల్లును అడ్డుకుని మహిళల పట్ల వ్యతిరేకతను చాటుకున్నాయని మండిపడ్డారు.

2



2

## అమెరికా సైనికులకు భోజనం పెడతాం.. ఇరాన్ వ్యంగ్య వ్యాఖ్యలు

కొన్ని వారాలుగా పశ్చిమాసియాలో ఉంటున్న అమెరికా సైనికులు తీవ్ర ఆహార కొరత ఎదుర్కొంటున్నారని వార్తలు వస్తున్నాయి. పల చటి రెండు చపాతీలు, కొన్ని క్యారెట్ ముక్కలు, కొద్దిగా మాంసం మాత్రమే ఉన్న అమెరికా సైనికుల భోజనం ప్లేట్‌లకు సంబంధి ంచిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

### లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు

## తెలుస్తోంది: హరీశ్ రావు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలు ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశాయని వ్యాఖ్యానించారు. బీజేపీ ఎంపీని కిషన్ రెడ్డి వెనుకేసుకొస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ – పాక్ విభజనతో తెలంగాణను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు.

వార్త 2లో



### ఆ బిల్లును ఓడించినందుకు

## ప్రియాంకకు సీఎం రేవంత్ ధన్యవాదాలు



2

వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు(శనివారం) ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు.



2

## తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు హౌస్ అరెస్ట్

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు నేడు పిలుపునివ్వడంతో ఈరోజు ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గుహ నిర్బంధం చేశారు.

## తెలంగాణను తేజస్వీ సూర్య అవమానించారు: పొన్నం

హైదరాబాద్:

ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణను బిజెపి ఎంపి తేజస్వీ సూర్య అవమానించారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తేజస్వీ మాటలు పార్లమెంట్ రికార్డులో ఉండకూడదని పేర్కొన్నారు. తేజస్వీ తెలంగాణను అవమా నిస్తుంటే బిజెపి ఎంపిలు నోరు మెదపలేదని ఆ క్షేపించారు. డీలిమిటేషన్‌లో దక్షిణాదికి ఎన్డిఎ అన్యాయం చేసే ప్రయత్నం చేసిందని పొన్నం అన్నారు. “మహిళ బిల్లును డీలిమిటేషన్‌తో ముడి పెట్టకుంటే కాంగ్రెస్ మద్దతిస్తుంది. కేంద్రం కుట్రపూరితంగా మహిళ బిల్లును పార్లమెంట్‌లో పెట్టింది” అని ఆరోపించారు.



# హోర్ముజ్ జలసంధి మళ్లీ బంద్: అమెరికాపై ఇరాన్ ఆగ్రహం..

టెహ్రాన్/వాషింగ్టన్, న్యూస్‌వార్ ప్రతినిధి

ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ ఇవాళ (శనివారం) మళ్లీ మూసివేసింది. లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత శుక్రవారం(నిన్న)రోజే ఈ మార్గాన్ని తెరిచిన ఇరాన్, కేవలం 24 గంటల వ్యవధిలోనే మళ్లీ పాత ఆంక్షలను కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా తన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని, ఇరాన్ ఓడరేవులపై నౌకాదళ దిగ్బంధనాన్ని కొనసాగిస్తోందని ఇరాన్ ఆరోపించింది. లెబనాన్ ఒప్పందం నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ తెరిచినప్పటికీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'జలసంధిని తెరవడాన్ని



స్వాగతిస్తున్నాం.. కానీ ఇరాన్ ఓడరేవులపై మా నౌకాదళ దిగ్బంధనం మాత్రం కొనసాగుతుంది' అని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమం, ఇతర అంశాలపై పూర్తిస్థాయి ఒప్పందం కుదిరే వరకు ఈ దిగ్బంధనం తొలగించే ప్రసక్తే లేదని ట్రంప్ తేల్చి చెప్పారు. దీనిని 'సముద్రపు దొంగతనం'గా అభివర్ణించిన ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ , తమ ఓడరేవులపై ఆంక్షలు తొలగించే వరకు జలసంధిలో కఠినమైన నియంత్రణ ఉంటుందని ప్రకటించింది. అంతర్జాతీయ ఒప్పందాల విషయంలో అమెరికా తన బాధ్యతలను నెరవేర్చడంలో విఫలమైందని ఇరాన్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా ఆర్థిక ఆంక్షల సడలింపు, దౌత్యపరమైన వాగ్దానాలను అమెరికా తుంగలో తొక్కిందని ఇరాన్ పేర్కొంది. అమెరికా, దాని మిత్రదేశాల తీరు తమ జాతీయ భద్రతకు ముప్పుగా పరిణమిస్తోందని, అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఇరాన్ ప్రభుత్వం వెల్లడించింది.

### ట్రంప్ ఏం చెప్పారు?

ట్రంప్ తన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. 'హోర్ముజ్ జలసంధి వ్యాపారానికి, ప్రయాణానికి పూర్తిగా సిద్ధంగా ఉండాలి. కానీ, ఇరాన్‌కు సంబంధించి మా నౌకాదళ దిగ్బంధనం మాత్రం 100 శాతం ఒప్పందం కుదిరే వరకు అమల్లోనే ఉంటుంది.' అన్నారు.

### ఇరాన్ తాజా ఆంక్షలు ఇవే:

ఇరాన్ పార్లమెంటరీ కమిటీ హెడ్ ఇబ్రహీం అజీజీ తెలిపిన వివరాల ప్రకారం.. అనుమతి పొందిన వాణిజ్య నౌకలను మాత్రమే జలసంధి గుండా అనుమతిస్తారు. ఈ మార్గం గుండా వెళ్లే నౌకలు కచ్చితంగా 'టోల్ ఫీజు' చెల్లించాల్సి ఉంటుంది. ఇరాన్ అనుమతించిన నిర్దేశిత మార్గం లోనే ప్రయా ణించాల్సి ఉంటుంది. ఇక, వచ్చే సోమవారం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో అమెరికా, ఇరాన్ ప్రతినిధుల మధ్య రెండో విడత చర్చలు జరగనున్నాయి. ఈ చర్చల్లో ఏవైనా సానుకూల నిర్ణయాలు వస్తాయో లేదో అని ప్రపంచ దేశాలు ఆశగా ఎదురుచూస్తున్నాయి.

# బీజేపీ మిత్రపక్షాలకు భవిష్యత్తులో ఇబ్బందులే

చంద్రబాబునాయుడు పరిస్థితి కూడా అలాగే

నితీశ్ కుమార్, ఏక్‌నాథ్ షిండేల పరిస్థితి చూస్తున్నాం

లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమే

వాటిని అమల్లోకి తీసుకువచ్చేది రాష్ట్ర ప్రభుత్వాలు

తెలంగాణ ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి

ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనుగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబా బు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్‌నాథ్ షిండేల పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ఈరోజు(శనివారం) ఢిల్లీలో మీడియాతో సీఎం చిట్‌చాట్ చేశారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉండటంతో.. టీడీపీకి ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. వాటిని అమల్లోకి తీసుకువచ్చేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తాను రాజుగా 2/ 3వ వంతు మెజార్టీతో చట్టం చేసుకుంటే ఎవరూ ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు కేంద్రం రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోంది: హరీశ్ రావు

జగిత్యాల, న్యూస్‌వార్ ప్రతినిధి

: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలు ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశాయని వ్యాఖ్యానించారు. బీజేపీ ఎంపీని కిషన్ రెడ్డి వెనుకేసుకొస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ – పాక్ విభజనతో తెలంగాణను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు.

# ఆ విషయాన్ని సీఎం రేవంత్ ముందే ప్రకటించారు: వేముల వీరేశం

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

మహిళ గురించి మాట్లాడే అర్హత బీజేపీకి ఉందా అని ప్రభుత్వ విప్ వేముల వీరేశం మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందదని తెలిసి కూడా పార్లమెంట్‌లో పెట్టడం కుట్ర కాదా అని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల తరపున సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. బీజేపీ కుట్రలను రేవంత్ పసిగట్టి ఛేదిస్తున్నారన్నారు. రేవంత్ విజన్ ఉన్న నాయకుడంటూ కొనియాడారు. దక్షిణాది రాష్ట్రాలను అప్రమత్తం చేసిన నాయకుడు రేవంత్ అని అన్నారు. ఇండియా కూటమి ఏకమై దేశాన్ని కాపాడిందని ప్రభుత్వ విప్ తెలిపారు. మోదీకి కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని ప్రభుత్వ విప్ వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది రాష్ట్రాలను బానిసత్వంలోకి నెట్టాలన్న మోదీ కుట్రలు భగ్నమయ్యాయన్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజలను, పార్టీలను రేవంత్ మేల్కొలిపారని తెలిపారు. డీలిమిటేషన్, మహిళా బిల్లు వేరువేరని రేవంత్ మొదటి నుంచి చెప్పారని.. రెండు బిల్లులు కలిపి తెస్తే ఆగిపోతాయని రేవంత్ ముందే ప్రకటించారని అన్నారు. మోదీ కుట్రలతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రేవంత్ హెచ్చరించారన్నారు. బీజేపీ కుట్రలను నివారించడంలో ఇండియా కూటమి విజయం సాధించిందని వీరేశం తెలిపారు. బీజేపీ కుట్రలను ఛేదించడంలో రాహుల్ సక్సెస్ అయ్యారన్నారు. 2023 మహిళా బిల్లును అమలు పరచడానికి ఏం నొప్పి అంటూ మండిపడ్డారు. తమిళనాడు, బెంగాల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మోదీ కుట్రలు చేశారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ కమిటీలో మహిళలను ఎందుకు తీసుకోలేరని ప్రశ్నించారు. మహిళల పట్ల చిత్తశుద్ధి లేని పార్టీ బీజేపీ అంటూ విరుచుకుపడ్డారు. బీజేపీ నేతలు మహిళలను వంటింటి కుందేళ్లలాగే చూస్తారన్నారు. రాజకీయ ప్రయోజనం కోసమే బిల్లు పెట్టినట్టు ప్రధాని మోదీ ఒప్పుకున్నారని ప్రభుత్వ విప్ వేముల వీరేశం పేర్కొన్నారు.

# మహిళలకు హక్కులు కల్పించేందుకు కృషి చేస్తూనే ఉంటాం: రిజిజు

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంతో.. 2014 తర్వాత మోదీ ప్రభుత్వానికి తొలి వైఫల్యం ఎదురైంది. దీనిపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. విపక్షాలు ఈ బిల్లును అడ్డుకుని మహిళల పట్ల వ్యతిరేకతను చాటుకున్నాయని మండిపడ్డారు. ఇందుకు విపక్ష పార్టీలు ప్రజాస్వామ్యబద్ధంగా శిక్ష అనుభయిస్తాయన్నారు. లోక్‌సభలో బిల్లు విఫలమవడం పట్ల ప్రభుత్వం తీవ్ర నిరాశ చెందిందని, అయితే.. ఇందులో కేంద్ర, బీజేపీ వైఫల్యమేమీ లేదని స్పష్టం చేశారు. ఇది అం దరికీ ఓ చీకటి రోజు అని, కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటున్న తీరు సిగ్గుచే టని, ఖండించదగినదని రిజిజు అన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ.. పార్లమెంట్ సమావేశాలు అత్యంత విజయవంతమయ్యాయని రిజిజు చెప్పుకొచ్చారు. 'మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం, అప్రజాస్వామికం అని రాహుల్ గాంధీ అంటే.. మహిళలకు హక్కులు ఇవ్వడం ఎలా అప్రజాస్వామికం అవుతుందో ఆయనకే తెలియాలి. ఆయన ఆలోచనా విధానం ఎలాంటిదో నేను చెప్పలేను' అని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై ప్రతిపక్షాల ఆరోపణలను రిజిజు తిప్పికొట్టారు. లోక్‌సభలో ఏ రాష్ట్రం కూడా తన ప్రాతినిధ్యాన్ని కోల్పోదని హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తుచేశారు. దేశంలో జనాభా పెరిగినందున.. అందుకు తగినట్టుగా సవరణ అనివార్యమైందని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు నియోజకవర్గాల పునర్విభజనను ఎందుకు ముడిపెట్టారో కాంగ్రెస్‌కు అర్థమైందని, అయినప్పటికీ దానిని ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కేవలం రాహుల్ కారణంగానే తామీ బిల్లును వ్యతిరేకించక తప్పడం లేదని చాలా మంది కాంగ్రెస్ నేతలు తనతో చెప్పారని రిజిజు పేర్కొన్నారు. దిగువ సభలో మహిళలకు ఎక్కువ ప్రాతినిధ్యం ఉండటాన్ని కాంగ్రెస్ సహించడం లేదన్నారు. 'అమిత్ షా ఈ విషయంపై లిఖితపూర్వక వివరణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. బిల్లును ఓడించిన తర్వాత కాంగ్రెస్ పన్నబోయే ఉచ్చులో మనం పడొద్దు' అని కిరణ్ రిజిజు మీడియా వేదికగా అన్నారు. కాంగ్రెస్ హయాం నాటి బిల్లులో ఫుల్‌స్టాప్, కామా కూడా మార్చలేదన్న రిజిజు.. మహిళల హక్కుల కోసం తాము కృషి చేస్తూనే ఉంటామని తెలిపారు.

# ఆ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం రేవంత్ ధన్యవాదాలు

న్యూఢిల్లీ/హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు(శనివారం) ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరపున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు. 'దక్షిణాది రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో నా కృషిని ప్రియాంక గాంధీ అభినందించారు' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు. ఆటో, రక్షణ రంగాల ఉత్పత్తులు, రోబోటిక్స్ తయారీకి ప్రత్యేక పార్కుల కోసం ప్రతిపాదించారు ముఖ్యమంత్రి. 2034 నాటికి హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కేంద్రం సహకారం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా జాతీయ స్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కుమార స్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సింహం బయటికి వస్తుందంటే గుంట నక్కల గుండెల్లో దడ పుడుతుంది: కెటిఆర్



జగిత్యాల:

సింహం బయటికి వస్తుందంటే గుంట నక్కల గుండెల్లో దడ పుడుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జగిత్యాలలో సభ పెడతానంటే ఆ సభను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మేడిగడ్డ పోయేందుకు రెండేళ్లుగా రేవంత్ రెడ్డికి సమయం లేదు కానీ కెసిఆర్ సభ పెట్టిన రోజే వెళ్తున్నాడని ధ్వజమెత్తారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కెసిఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను పర్యవేక్షించిన అనంతరం మీడియాతో కెటిఆర్ మాట్లాడారు. జగిత్యాలకు వచ్చే రోడ్డు మూడేళ్లలో గుర్తులేదు కానీ ఈరోజే తవ్విస్తాడని అంటున్నారని, రేవంత్ రెడ్డి హైట్ ఒకటే అనుకున్నా మెదడు కూడా చిన్నదేనని ఎద్దేవా చేశారు. ఇంత చిల్లర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా ఉండడని కెటిఆర్ మండిపడ్డారు. కెసిఆర్ వస్తున్నడంటే చాలు జగిత్యాలలో ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో రాజకీయ పునరేకీకరణ జరుగుతోందన్నారు. జగిత్యాల నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర మొదలు కాబోతోందని, సిఎం రేవంత్‌రెడ్డిది అట్టర్ ఫ్లాఫ్ పాలన అని ధ్వజమెత్తారు.

# తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు హౌస్ అరెస్ట్

హైదరాబాద్:

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు నేడు పిలుపునివ్వడంతో ఈరోజు ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గృహ నిర్బంధం చేశారు. లోక్ సభలో నిన్న(శుక్రవారం) మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడంపై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరికి నిరసనగా ఈరోజు దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని, అయినా తమ పార్టీ శ్రేణులు, నాయకులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు. దేశంలో ఇంకా రాచరిక పాలన కావాలని కాంగ్రెస్ భావిస్తోందని మండిపడ్డారు. ఒక్క ముస్లిం సమాజానికి మేలు చేసేందుకు ఈ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు, తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు.

# అమెరికా సైనికులకు భోజనం పెడతాం.. ఇరాన్ వ్యంగ్య వ్యాఖ్యలు

కొన్ని వారాలుగా పశ్చిమాసియాలో ఉంటున్న అమెరికా సైనికులు తీవ్ర ఆహార కొరత ఎదుర్కొంటున్నారని వార్తలు వస్తున్నాయి. పలచటి రెండు చపాతీలు, కొన్ని క్యారెట్ ముక్కలు, కొద్దిగా మాంసం మాత్రమే ఉన్న అమెరికా సైనికుల భోజనం ప్లేట్‌లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఇరాన్ వ్యంగ్యంగా స్పందించింది. అమెరికా సైనికులకు తాము భోజనం పెడతామని ఇరాన్ వ్యాఖ్యానించింది. గత కొన్ని వారాలుగా పశ్చిమాసియాలో వేలాది మంది అమెరికా సైనికులు విధులు నిర్వహిస్తున్నారు. యూఎస్ఎస్ ట్రిపోలి, యూఎస్ఎస్ అబ్రహం లింకన్ యుద్ధ నౌకలు హోర్ముజ్ దిగ్బంధనంలో పాల్గొంటున్నాయి. అయితే ఇటీవలి కాలంలో సముద్ర మార్గంలో ఆటంకాల నేపథ్యంలో సరఫరా వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. దీంతో అమెరికా సైనికులకు సరిపడా ఆహారం అందడం లేదని సమాచారం. తమకు వడ్డిస్తున్న ఆహారానికి సంబంధించిన ఫొటోలను సైనికులు తమ కుటుంబ సభ్యులకు పంపించారు. యుద్ధం వల్ల గగనతలం మూసివేతలు, రవాణా సమస్యల కారణంగానే ఈ సమస్య తలెత్తినట్టు సమాచారం అయితే ఇది పూర్తి స్థాయి ఆహార సంక్షోభం కాదని, యుద్ధ సమయంలో సాధారణంగా ఎదురయ్యే లాజిస్టిక్స్ సమస్యేనని అమెరికా చెబుతోంది. అమెరికా సైనికులు ఎదుర్కొంటున్న ఈ పరిస్థితిపై ఇరాన్ అధికారులు, నాయకులు వ్యంగ్యంగా స్పందించారు.

న్యూస్ వార్ వార్తా పత్రిక

సంపాదకీయం...

# ఆర్టిజన్ల సమ్మెకు ముగింపు పలకాలి!

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి చేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమ్మె రోజురోజుకూ ఉధృతం అవుతోంది. విద్యుత్ సంస్థల యాజమాన్యాలు సమస్యలను పరిష్కరించకపోగా జటిలం చేస్తూ కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో ఆర్టిజన్స్ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేశారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఎఇజెఎసి) సమ్మె తలపెట్టింది.విద్యుత్ సంస్థల యాజమాన్యాలకు విజ్ఞప్తులుచేసి అలసిపోయామని ఎన్ని నిర్బంధాలు చేసినా.. 23,000 మంది ఆర్టిజన్స్‌ను టర్మినేట్ చేసినా.. మా సమస్య పరిష్కరించేవరకూ సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఆర్టిజన్స్ 5 వేల మంది ఎటువంటి ఎంప్లాయి బెనిఫిట్స్ లేకుండా చనిపోవడం, ఉద్యోగ విరమణ పొందడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టిజన్లు అందరినీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించడం పట్ల కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ డిమాండ్ల సాధనే లక్ష్యంగా సమ్మె చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్లుపై ఆగ్రహం వ్యక్తం చేసిన జెన్‌కో కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి సిద్ధపడుతుంది. సమ్మెలో పాల్గొన్న ఆర్టిజన్లు, వారిపై ఆధారపడిన వారెవరికీ కూడా మెడికల్ క్రెడిట్ కార్డులు, వైద్యానికి సంబంధించిన బిల్లులు రీయింబర్స్‌మెంట్ చేయకూడదని జెన్‌కో డైరెక్టర్ (హెచ్ఆర్) మెమో జారీ చేశారు. సమ్మెలో లేనివారికి ఆ సేవలు కొనసాగించాలని సూచించారు. ఎస్మా చట్టంఅమలులో ఉన్న సమయంలో సమ్మె చేస్తున్నందున ఆర్టిజన్లను విధులనుంచి శాశ్వతంగా తొలగించాలని కూడా విద్యుత్ సంస్థలు నిర్ణయించాయి. ఈ నేపథ్యంలోనే సమ్మెలో పాల్గొన్న ఆర్జిజన్లకు జెన్‌కో నోటీసులు జారీచేసింది. నోటీసులు అందుకున్న 24 గంటల్లోపు విధుల్లో చేరకుంటే ఉద్యోగాలనుంచి తొలగిస్తామని కూడా హెచ్చరిస్తుంది. మండు వేసవి కాలంలో ఉత్పత్తి, సరఫరా పంపిణీ రంగాలకు చెందిన ప్రధానమైన కార్మికవర్గంగా ఉన్న ఆర్టిజన్ల సమ్మె సుదీర్ఘకాలం కొనసాగినట్లయితే రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురికావడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా మారే ప్రమాదమున్నది. 2000వ సంవత్సరం ఆరంభంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్తు ఉత్పత్తి, సరఫరా పంపిణీ రంగంలో జరుగుతున్న అభివద్ధికి సరిపోను ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో కాంట్రాక్టు కార్మికుల వ్యవస్థ రూపుదిద్దుకున్నది. జనరేటింగ్ స్టేషన్లలో, సబ్‌స్టేషన్లలో బయట క్షేత్రస్థాయిలో విద్యుత్ వినియోగదారులకు సేవలందించడానికి కాంట్రాక్టర్ల ద్వారా సాంకేతిక నైపుణ్యం కలిగిన కార్మికులను తీసుకోవడం జరిగింది. ఇదో రకంగా దోపిడీ వ్యవస్థ. కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకునే దళారీ వ్యవస్థ. కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాలమీద ఎలాంటి భద్రతా ప్రమాణాలు, ప్రమాద, జీవిత బీమా సౌకర్యాలు లేకుండా ఉండేవి. చట్టప్రకారం చెల్లించాల్సిన పిఎఫ్ సొమ్ములు, ఇఎస్ఐ సౌకర్యాలను కాంట్రాక్టర్లు జమచేయకుండా నొక్కేసిన సంఘటనలు



కోకొల్లలు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కాంట్రాక్ట్ కార్మికులుగా ఉన్న ప్రస్తుత ఆర్టిజన్లు వీరోచితంగా పోరాటం చేసారనేది చారిత్రక వాస్తవం. మింట్ కాంపౌండు వేదికగా జరిగిన జంగ్ సైరన్ కూడా ఆర్టిజన్లే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదనంతరం కాంట్రాక్టు వ్యవస్థను సమూలంగా తొలగిస్తామని, ఎమ్మెల్యేలకు, మంత్రులకు లేని కాంట్రాక్టు వ్యవస్థ విద్యుత్తు కార్మికులకు ఎందుకుండాలని అప్పటి ఉద్యమ నాయకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మింట్ కాంపౌండు వేదికగానే నినదించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రెండు సంవత్సరములకు పైగా సహనం ప్రదర్శించిన ఆర్టిజన్ కార్మికులు 2017 జులై సమ్మెబాట పట్టారు. తొమ్మిదిరోజుల సమ్మె అనంతరం 4డిసెంబర్, 2016 నాటి విద్యుత్తు సంస్థల్లో పనిచేస్తున్న 23,500 కాంట్రాక్టు కార్మికులను విద్యుత్తు సంస్థలోకి విలీనం చేసుకుంటున్నట్లు అప్పటి యాజమాన్యాలు ప్రభుత్వం ఆదేశాల మేరకు అంగీకారానికి వచ్చాయి. రూల్ ఆఫ్ రిజర్వేషన్, లోకల్ రిజర్వేషన్ తదితర విషయాలు అతిక్రమిస్తున్న కారణంగా కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేకమైన సర్వీసు నిబంధనలను రూపొందించి పర్మినెంటు కార్మికులుగా గుర్తింపునిస్తున్నట్లుగా ప్రకటించారు. ర్టిజన' అన్న పోస్టును సృష్టించారు. జూనియర్ లైన్‌మెన్, లైన్‌మెన్ పోస్టులకు ఇది భిన్నమైనది. ఆర్టిజన్ గ్రేడ్ 1, 2, 3, 4 గా విభజించారు. విద్యార్హత లేని వారిని గ్రేడ్ 4 ఆర్టిజన్లుగా, పదవ తరగతి పాసైన వారిని గ్రేడ 3 ఆర్టిజన్లుగా, ఐటిఐ పాసైన వారిని గ్రేడ్ 2 ఆర్టిజన్లుగా, డిప్లొమా లేదా డిగ్రీ చదివిన వారిని గ్రేడ్ 1 ఆర్టిజన్లుగా గుర్తించారు. గ్రేడులవారీగా బేసిక్ పేలు, ఇంక్రిమెంట్లు తదితరాలు ప్రకటించారు. కొంతమేరకు అసంతృప్తిలో కార్మిక సంఘాలు ఒప్పందం చేసుకున్నాయి. కాంట్రాక్టర్ల దళారీ వ్యవస్థ నుండి బయటపడడం హర్షించదగిన పరిణామం. ఒప్పందం జరిగి పది సంవత్సరములు గడిచిపోతున్నా తమకు న్యాయబద్ధంగా లభించాల్సిన హక్కులను ప్రభుత్వం ఇవ్వకుండా నిరాకరిస్తున్నదని చాలా కాలంగా ఆర్టిజన్లు భిన్న వేదికల ద్వారా యాజమాన్యాలకు విన్నవించుకుంటున్నాయి. ఈ నెల 8వ తేది నుండి నిరవధిక సమ్మెకు పూనుకున్న ఆర్టిజన్ల ప్రధాన డిమాండ్లు ఇవి. విద్యార్హత ఆధారంగా ప్రమోషన్లు కల్పించాలి. ఎపిఎస్ఇబి రూల్స్‌ను ఆర్టిజన్లకు వర్తింపజేయాలి. మిగిలిపోయిన కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి. వేతన సవరణ సంఘం 2026 వెంటనే చేపట్టాలి. కనీసం పది నుండి 25 సంవత్సరములకు పైగా పనిచేస్తున్న కార్మికులు ఇప్పటికీ శ్రమకు తగిన వేతనాలు పొందడం లేదు అనేది వాస్తవం. సమాన పనికి సమాన వేతనమనే ప్రాథమిక సూత్రానికి విరుద్ధం. గత పన్నెండు సంవత్సరాల కాలంలో సుమారు నాలుగువేల కార్మికులు పదవీ విరమణ చేయడమో, మరణించడమో జరిగింది. ప్రస్తుతం జెన్‌కోలో 3,769 మంది, ట్రాన్స్‌కోలో 3,583 మంది, దక్షిణ డిస్కంలో 8,552 మంది, ఉత్తర డిస్కంలో 3,465 వెరసి 19,369 మంది ఆర్టిజన్ కార్మికులు పనిచేస్తున్నారు. న్యాయపరమైన చిక్కులు లేని అంశాలు అన్నింటినీ సానుకూల దక్పథంతో పరిశీలించి దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న విద్యుత్తురంగంలో ప్రాణాలొడ్డి సేవలందిస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు తక్షణమే ముగింపు పలకాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నది.

# ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

## హోర్ముజ్ జలసంధి తెరిచి ఉంటుందని ప్రకటన

## ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు




టెహ్రాన్,

ప్రపంచానికి ఇరాన్ శుభవార్త అందించింది. ర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటించింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా–ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్–ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడ డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. దీంతో పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు కొనసాగను న్నాయని తెలిపారు. ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.

## రాష్ట్రంలో ఎక్సైజ్ పాలసీలో మార్పులు

### ప్రజలకు నాణ్యమైన మద్యం సరఫరా

### జగన్ హయాంలో కల్తీ మద్యానికి 30వేల మంది మృతి

### ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

గుంటూరు,

రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం నియంత్రణ, నాణ్యత విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో నాసిరకం మద్యం సేవించి అనేక మంది అనారోగ్యానికి గురయ్యారని, దాదాపు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో సరైన బ్రాండ్లు అందుబాటులో లేక ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చుకుని తాగాల్సి వచ్చిందని విమర్శించారు. దేశంలోనే అతిపెద్ద మద్యం స్కామ్ వైసీపీ ప్రభుత్వంలోనే జరిగిందని, దాదాపు రూ.3,500 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, చిత్తూరు ప్రాంతాల్లో అత్యాధునిక ల్యాబ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. మద్యం నాణ్యతను పరీక్షించి, ప్రజలకు హానికరంగా ఉన్న బ్రాండ్లను పూర్తిగా తొలగించినట్లు చెప్పారు. ప్రజలు విచ్చలవిడిగా మద్యం సేవించకుండా ఉండేందుకు వైన్ షాపుల్లో ప్రత్యేక గదుల (రూమ్) అనుమతులు కూడా ఇచ్చామని మంత్రి వివరించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మద్యం విధానంలో మరిన్ని మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## వేసవి రద్దీకి అనుగుణంగా రైళ్లు

### అనంత మీదుగా యశ్వంతపూర్–జల్పైగురి మధ్య రెండు ట్రైన్స్

అనంతపురం

వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని అనంతపురం మీదుగా యశ్వంతపూర్–జల్పైగురి మధ్య రెండు ట్రిప్పుల ప్రత్యేక రైలు నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. యశ్వంతపూర్–న్యూ జల్పైగురి ప్రత్యేక రైలు (నం. 06567) ఈనెల 17, 24 తేదీల్లో (శుక్రవారాల్లో) యశ్వంతపూర్‌లో ఉదయం 7 గంటలకు బయలుదేరి మూడోరోజు సోమవారం ఉదయం 7 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం.06568) ఈనెల 20, 27 తేదీల్లో (సోమవారాల్లో) న్యూ జల్పైగురి స్టేషన్‌లో ఉదయం 8.30కి బయలుదేరి మూడో రోజైన గురువారం ఉదయం 9.55 గంటలకు బెంగళూరు కంటోన్మెంటు స్టేషన్‌కు చేరుకుంటుందన్నారు. ఈ రైలు యల్హంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుత్తి, డోన్, నంద్యాల, మార్కాపూర్ రోడ్, నరసరావుపేట, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, కొత్తవలస, విజయనదరం, శ్రీకాకుళం రోడ్డు, పలాస, బ్రహ్మపూర్, బాలుగావ్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, జాజ్‌పూర్ కెయోంజహార్ రోడ్, భద్రక్, ఖరగ్‌పూర్, అందుల్, డాన్కుని, బర్ధమాన్, బోల్పూర్ (శాంతినికేతన్), రాంపూర్ హట్, న్యూ ఫరక్కా, మాల్డా టౌన్, కిష్ణగంజ్ స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు. ప్రయాణికుల రద్దీ నియంత్రణకు యశ్వంతపూర్–సహార్స మధ్య వయా గుత్తి మూడు ట్రిప్పుల ప్రత్యక వీక్లీ రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సహార్స– యశ్వంతపూర్ ప్రత్యేక రైలు (నం. 05551)ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకూ గురువారాల్లో రాత్రి 10.25 గంటలకు సహార్సలో బయలుదేరి రెండు రోజుల తర్వాత శనివారం రాత్రి 10.30కి యశ్వంతపూర్‌కు చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 05552) ఈ నెల 19 నుంచి మే 3వ తేదీ వరకూ ఆదివారాల్లో ఉదయం 7 గంటలకు యశ్వంతపూర్‌లో బయలుదేరి రెండు రోజుల తర్వాత మంగళవారం ఉదయం 11 గంటలకు సహార్సకు చేరుతుందన్నారు. ఈ రైలు సిమ్రి భక్తియార్పూర్, మన్సి, ఖగారియా, బెగుసరాయ్, న్యూ బరౌని, కియుల్, ఝూఝా, జసిది, మధుపూర్, చిత్తరంజన్, అసన్‌సోల్, దుర్గాపూర్, బర్ధామన్, డంకుని, ఖరగ్‌పూర్, బేలేశ్వర్, భద్రక్, కటక్, భువనేశ్వర్, ఖుర్దా రోడ్, విజయనగరం, విశాఖపట్టణం, దువ్వాడ, విజయవాడ, గుత్తి, ధర్మవరం, హిందూపురం, యల్హంక స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు.

## పేరు, ఫోటో వాడకుండా చూడండి

### ఢిల్లీ కోర్టులో అలు అర్జున్ కేసు

న్యూఢిల్లీ,

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌లను ఎవరూ వాడకూడదని కోరుతూ.. ఒక పిటీషన్ దాఖలు చేశారు. తన పేరు, ఫోటోలను ఉపయోగించుకుని పలు ఉత్పత్తులను విక్రయిస్తూ డబ్బు సంపాదించుకుంటూ తన ప్రతిష్ఠను దెబ్బతీసేలా చేస్తున్న వారికి ఈ కేసు వర్తిస్తుందని, తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోరుతూ ఢిల్లీ హైకోర్టులో అల్లు అర్జున్ దావా వేశారు. శుక్రవారం జస్టిస్ తుషార్ రావు కమిటీ నేతృత్వంలో ఈ కేసు విచారణకు రానుంది. ఇదే అంశంలో ఇప్పటికే చిరంజీవి , మోహన్ లాల్ , నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్, పవన్ కల్యాణ్, ఐశ్వర్య రాయ్, తదితరులు తమ వ్యక్తిత్వ హక్కులను కాపాడాలంటూ కోర్టును కోరిన సంగతి విదితమే. ఈ కేసులలో సినీ ప్రముఖల ప్రైవసీ హక్కులను రక్షించకపోతే వారికి సరిదిద్దలేని నష్టం జరుగుతుందని న్యాయస్థానం స్పష్టం చేస్తూ తీర్పు ఇచ్చింది.

## తీర ప్రాంత భద్రతకు సాగర్ డిఫెన్స్ అవసరం

### దానిని కూడా రాజకీయం చేయడం జగన్‌కే చెల్లింది

### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు

అమరావతి, వైఎస్ జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్‌కు తల్లి, చెల్లి, రాష్ట్రం, దేశం పట్ల ఎలాంటి బాధ్యతా భావం, భక్తి లేవని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. తీర ప్రాంత భద్రతను బలోపేతం చేయడానికి రానున్న సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టును కూడా తరిమేస్తానని జగన్ మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శత్రు దేశాల నుంచి వచ్చే ముప్పులను ఎదుర్కొనేందుకు ఈ ప్రాజెక్టు అవసరమని ఆయన పేర్కొన్నారు. తీర ప్రాంతంలో తమిళనాడు మత్స్యకారులు ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి వచ్చి సమస్యలు సృష్టించడం పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. జగన్ హయాంలో మెరైన్ పోలీసుల గస్తీ బలహీనపడిందని పేర్కొన్నారు. 144 గ్రామాలకు సంబంధించిన గ్రామ కాపుల సమావేశాలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. విశాఖపట్నం, కాకినాడ, జువ్వలదిన్నెలలో ఫిషింగ్ హార్బర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జెట్టీలు నిర్మించామని తెలిపారు. వైఎస్ఆర్ నుంచి జగన్ వరకూ మత్స్యకారులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. సోంపేట ఘటనలో మత్స్యకారులపై కాల్పులు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఇచ్చే పరిహారాన్ని రూ.4 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచినట్టు తెలిపారు. మత్స్యకార సంక్షేమం కోసం కేంద్రం ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం సరిగా వినియోగించలేదని, ఫిష్ ఆంధ్రా పేరుతో నిధులు మళ్లించారని ఆరోపించారు. ప్రధాని మత్స్య సంపద యోజన కింద మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు

## రాష్టానిక్రి పరిశ్రమలు రాకుండా కుట్ర

### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి జనార్ధన్ రెడ్డి

అమరావతి

ప్రతిపక్ష నాయకుడు రాష్టాన్రికి పరిశ్రమలు రాకుండా చేస్తాడా అంటూ వైఎస్ జగన్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పరిశ్రమలు రాష్టాన్రికి రాకుండా చేయాలనే ఉద్దేశంతో జువ్వలదిన్నె వద్దకు వెళ్లి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికారంలోకి వచ్చాక రాష్టాన్రికి వచ్చిన వారిని లేపేస్తాం, పంపేస్తా, చంపేస్తా' అంటూ జగన్ బెదిరింపులకు దిగుతున్నారని మంత్రి ఆరోపించారు. లూలు వంటి పెద్ద కంపెనీలు కూడా జగన్ దెబ్బకు భయపడి వెనక్కి వెళ్లిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జువ్వలదిన్నె ప్రాజెక్టును తన పాలనలో ఎందుకు అమలు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధప్రదేశ్‌కే వస్తున్నాయని, అయినప్పటికీ ప్రతి నెలా ఏదో ఒక కార్యక్రమం పెట్టి జగన్ భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజావేదికను కూల్చివేశాడని, పూర్తి కాకముందే ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ చేయడం గత ప్రభుత్వ అలవాటని విమర్శించారు. సరైన ప్రణాళిక లేకుండా డీపీఆర్‌లు తయారు చేసి పంపించారని, దీంతో అనేక ల్యాండ్ ఇష్యూలు తలెత్తాయని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వాటిని పరిష్కరించి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. తన హయాంలో జువ్వలదిన్నె ప్రాజెక్టు పనులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. పీపీపీ మోడల్‌లో విద్యాసంస్థలపై వచ్చిన సమస్యలను



పరిష్కరిస్తున్నామని, జగన్ చెప్పిన లెక్కలు తప్పని ప్రజల ముందు నిరూపిస్తామని అన్నారు. మత్స్యకారుల సమస్యలపై స్పందిస్తూ వారి హక్కులను గౌరవిస్తామని, అవసరమైతే ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని తెలిపారు. తమిళనాడు నుంచి వచ్చిన మత్స్యకారులు మెకనైజ్డ్ బోట్లతో వచ్చి ఇబ్బందులు సృష్టించారని, ఆ బోట్ల స్వాధీనంపై కూడా వివాదాలు ఉన్నాయని పేర్కొన్నారు. కళ్లు మూసుకుంటేనే మూడేళ్లు అయిపోతాయని చెప్పే జగన్, అయిదేళ్లు కళ్లు మూసుకుని రాష్టాన్ని నాశనం చేశాడని మంత్రి మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ కళ్లు మూసుకుంటే రాజకీయంగా జగన్ కనిపించకుండా పోతాడంటూ బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి......

– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు....



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలునిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఓ సురేష్ , గృహ నిర్మాణ శాఖాధికారి మాణిక్యం, డిడబ్ల్యుఓ హేమ భార్గవి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ ప్రజలకు తేజశ్రీ సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలి



తెలంగాణ ఆత్మగౌరవానికి కించపరిచే విధంగా పార్లిమెంట్ లో వ్యాఖ్యానించిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడుతూ, బ్రిటిషర్లు భారత్, పాకిస్తాన్ లను వేరు చేసినట్టు అత్యంత చెత్త విధానంతో ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ను వేరు చేశారంటూ బిజెపి ఎంపీ తేజస్వి సూర్య లోక్ సభ లో తెలంగాణలోని నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తేజస్వి సూర్య క్షమాపణ చెప్పకుంటే ఆయన ఎక్కడ పర్యటించిన ఉద్యమకారులుగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఆయన చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డు నుండి తొలగించాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ను కోరారు. అదేవిధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తేజస్వి సూర్య ను సస్పెండ్ చేయాలని బిజెపి అధినాయకత్వాన్ని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష, వేలాది మంది అమర వీరుల త్యాగాలతో, ఉద్యమకారుల పోరాటాలతో పార్లమెంట్ ప్రక్రియతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడాన్ని, దేశ విభజన ముడిపెట్టి, శత్రు దేశమైన పాకిస్తాన్ తో పోల్చడం క్షమించరాని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరుల త్యాగాలను అవమానించేలా, అధికార మదంతో బిజెపి ఎంపీ తేజస్వి సూర్య బాధ్యతరాహిత్య వ్యాఖ్యలు చేశారని, అతనిని వెంటనే పార్లమెంట్ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ నాయకులు అనుచిత వ్యాఖ్యానాలు మానుకోవాలని సూచించారు. ఇదేవిధంగా ఆత్మగౌరవంపై విషం చిమ్మే వాక్యాలు చేస్తే, తెలంగాణలో బిజెపి పార్టీకి పుట్టగతులు ఉండవని స్పష్టం చేశారు. తేజశ్రీ సూర్య వ్యాఖ్యలు చేస్తున్న సందర్భంగా సభలోనే ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రఘునంద రావు లు అతని వాక్యాలను ఖండించకపోవడం, కనీసం నోరు మెదకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఏ గంగయ్య, కార్యదర్శి కస్తూరి సూర్యం, నాయకులు బి ప్రభాకర్, జెడి బీరయ్య, సిహెచ్ వైకుంఠం, కే రాజిరెడ్డి, డి సాయిలు లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకంలో ఎంపికైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసి, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ తెలిపారు. మండలంలోని బొక్కలగుట్ట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాజేశ్వర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసి, బిల్లులు పొందాల్సిందిగా సూచించారు.

# కలసి పోరాడుదాం ప్రాజెక్టులు సాధిద్దాం





## మునుగోడు దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు ఇ ఎల్వి భాస్కర్ పిలుపు

న్యూస్ వార్ మర్రిగూడ :

లెంకలపల్లి గ్రామంలో ఇఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ పోటీలను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను సాధించుకునేందుకు కలిసి పోరాడుదాం అని ఇ ఎల్వి భాస్కర్ ప్రజలకు పిలుపునిస్తూ. అందుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు ప్రజలకు జీవనాధారమైన మంచినీటికి నోచుకోకుండా శతాబ్దాల తరబడి ఫ్లోరిన్ నీటితో తిప్పలు పడుతున్న ప్రజలకు కనీస జీవనాధారమైన మంచినీటిని కూడా ఈ ప్రభుత్వాలు అందించలేకపోతున్నాయని అన్నారు. మన పంట పొలాలకు సాగునీరు మనకు మంచినీరు కావాలంటే ఏళ్ల తరబడి నత్తనడక నడుస్తున్న ప్రాజెక్టు పనులను పూర్తి చేయించేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందని అందుకు మీతో పాటు ఈ ప్రాంత బిడ్డగా తాను పోరాడడానికి సిద్ధమని తెలియజేశారు. శివన్నగూడెం రిజర్వాయర్ పూర్తి చేయడంలో ఉద్దేశపూర్వకంగానే జాప్యం జరుగుతుందనే అనుమానం వ్యక్తం చేశారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కీలకమైన ఏదుల రిజర్వాయర్ నుండి డిండి లిఫ్ట్ పథకానికి నీటిని తరలించడానికి 436 మీటర్ల నుండి కాకుండా 440 మీటర్ల ఎత్తు నుండి నీటిని తీసుకోవాలనే సిఫార్సులతో డిండి ప్రాజెక్టుకు వచ్చే సహజ ప్రవాహపు పరిణామం తగ్గిపోతుంది దీనివల్ల నాలుగు లక్షల ఎకరాలకు అందించే సాగునీరు 20 మండలాల ప్రజలకు అందించే త్రాగునీటికి కొరత ఏర్పడుతుంది. కాబట్టి డిండి ప్రాజెక్టుకు రావాల్సిన 0.5 టిఎంసిల నీటిని మనం సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. శివన్న గూడెం ప్రాజెక్టు పూర్తి అవడం ద్వారా రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని దీనివల్ల నారాయణపురం, చౌటుప్పల, ఆరుట్ల, మంచాల, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లాలకు లబ్ధి చేకూరడమే కాకుండా ఫ్యూచర్ సిటీలో ఫార్మా అవసరాలకు కావలసినటువంటి నీరు కూడా లభిస్తుందని తెలియజేస్తూ ఇది రాజకీయాల కోసం చేస్తున్న పోరాటం కాదని శతాబ్దాల తరబడి కనీసం వనరు అయినటువంటి త్రాగునీరు సాగునీరు సాధించుకునేందుకు చేస్తున్న పోరాటమని ఈ పోరాటంలో ప్రజలందరూ తన వెంట ఉండాలని పిలుపునిచ్చారు.

# మహిళా వ్యతిరేక కాంగ్రెస్‌ను దేశం నుండి తరిమికొడదాం

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి

న్యూస్ వార్ నారాయణపురం :



పార్లమెంటులో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని కేంద్రం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ మరియు దాని తోక పార్టీలు వ్యతిరేకించినందుకు నిరసనగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారత దిశగా గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ అడుగులు వేస్తుంటే మహిళా వ్యతిరేక శక్తులు మహిళలను కేవలం వంటింటి కుందేలుగా చూస్తూ వారి ఓట్లతోటి గద్దెనెక్కి వారిని ఉచిత బస్సులకు మాత్రమే పరిమితం చేయాలని కుయుక్తులతో కాంగ్రెస్ పార్టీ ఇవాళ పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించటం మహిళలను తీవ్రంగా అవమానించినట్టుగా భారతీయ జనతా పార్టీ భావిస్తుంది. అని అన్నారు. అనంతరం బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు వచ్చినా మహిళలందరు కాంగ్రెస్ పార్టీ తమ ఎదుగుదలను ఓర్చుకో లేక మహిళా బిల్లుకు వ్యతిరేకించడాన్ని గుర్తుంచుకుని భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి. మహిళా వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,మండల ప్రధాన కార్యదర్శి చిలివేరు వెంకటేష్, సర్వేల్ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ గౌడ్, మండల నాయకులు కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్, భూసా శీను,బీజేవైఎం మండల అధ్యక్షులు ఉప్పాగుల గిరిబాబు గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు గొల్లూరి యాదగిరి సాగర్, నెల్లికంటి శ్రీశైలం యాదవ్, సూరపల్లి జవహర్, వార్డు సభ్యులు సింగం బిక్షపతి,అచ్చిని రవి, అచ్చిని ప్రవీణ్, శిఖలంమెట్ల వెంకటేష్ మరియు బిజెపి పార్టీ అభిమానులు పాల్గొన్నారు

## కార్మిక సమస్యల పరిష్కారం కొరకు టిఎన్టియుసి కార్మిక బాట

సింగరేణి పరిరక్షణ, పెండింగ్ సమస్యల పరిష్కారం తోపాటు గనులు, ఓసిపి, సర్ఫేస్ విభాగాలలో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు టిఎన్టియుసి ఆధ్వర్యంలో కార్మిక బాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణి రామ్ సింగ్ తెలిపారు. కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా శనివారం టిఎన్టియుసి ఆధ్వర్యంలో సింగరేణి బెల్లంపల్లి ఏరియాలోని కైరిగూడ ఓపెన్ కాస్ట్ గనిని సందర్శించారు. ఈ సందర్భంగా మణి రామ్ సింగ్ మాట్లాడుతూ, సింగరేణిలో ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికులకు సొంతింటి పథకం, పెర్క్స్ పై ఐటీ మినహాయింపు, మారు పేర్ల మార్పిడి తదితర పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించడం తోపాటు నూతన గనుల ఏర్పాటుకు కృషి చేయాలని, మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కోలిండియా మాదిరిగా కాంట్రాక్ట్ కార్మికులకు 1వ కేటగిరి వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ కార్మికులకు పెన్షన్ పెరుగుదల చేయాలని, అధికారులకు ఇస్తున్న మాదిరిగా సింగరేణి కార్మికులకు సైతం సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డును 25 లక్షల రూపాయలకు పెంచాలని, అదేవిధంగా 2017 నుండి అధికారులకు అమలు చేస్తున్న విధంగా 20 లక్షల రూపాయల గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. 11వ వేతన ఒప్పందం కాలపరిమితి ముగియనున్నందున 12 వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. కార్మికుడు పదవి విరమణ పొందిన రోజునే అతనికి రావాల్సిన టర్మినల్ బెనిఫిట్స్ అదేరోజు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులను కలిసి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. క్యాంటిన్లో ఎల్పిజి గ్యాస్ కొరత కారణంగా కట్టెల పొయ్యి మీద వంటలు చేస్తున్నారని, దీంతో ప్రమాదం జరిగి అవకాశం ఉన్నందున ఏరియా జిఎం స్పందించి, గ్యాస్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కైరిగూడ పిట్ కార్యదర్శి చంద్రమౌళి, నాయకులు డి అంజన్న, గజ్జ దుర్గయ్య, గైన తిరుపతి, బోనగిరి కుమార్, శ్రీనివాస్, ఎండి అన్వర్, దుర్గం సోమయ్య, కొమురయ్య, ఎన్ ఓదెలు లు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,